International Theatre Institute
World Organization for the Performing Arts
Indian Centre of ITI

IAPAR
INTERNATIONAL ASSOCIATION FOR PERFORMING ARTS AND RESEARCH

ప్రపంచ రంగస్థల దినోత్సవ సందేశం 2022 – మార్చ్ 27
సందేశ రచయిత : పీటర్ సేల్లార్స్, యు.యస్.ఏ.
నాటక, ఒపేరా, సంగీత కచేరీ దర్శకులు.
(ఆంగ్ల సందేశ మూలం)

---

ప్రపంచ రంగస్థల దినత్సవ సందేశం – 2022 – పీటర్ సేల్లర్స్

ప్రియమైన మిత్రులారా,

ప్రపంచం ప్రతి గంట, ప్రతి నిమిషం నిత్యం వార్తా ప్రసార కథనాల జల్లులతో ముంచెత్తగా, మన ప్రాచీన కాలం , మార్పు, అవగాహన, ప్రతిబింబం, దూరదృష్టి ఉన్న మన వాస్తవ పరిధి, కార్యాచరణ, ఆలోచనా విధానం గురించి ఆలోచింపచేయటానికి, సృష్టి కర్తలుగా నేను మనందరినీ ఆహ్వానించనా? మనం మానవ చరిత్ర లో ఐతిహాసిక కాలంలో నివసిస్తున్నాము, మానవుల సంబంధాలు స్వీయంగా, ఒకరితో ఒకరు, అమానవీయ ప్రపంచాలతో సుదీర్ఘ, క్రమంలో అనుభవిస్తున్న మార్పులను అర్థం చేసుకోవటానికి, రచించటానికి, చెప్పటానికి, భావవ్యక్తీకరణకు చాలా వరకు మన సామర్థ్యాలను మించి ఉన్నాయి.

మనం 24 గంటల వార్తా చక్రంలో నివసించటం లేదు, మనం కాలం అంచున ఉంటున్నాము. వార్తా పత్రికలు, ప్రసార మాధ్యమాలు మనం అనుభిస్తున్న వాటిని ఎదుర్కునేందుకు అసామర్థ్యత, ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నాయి.

భాష ఎక్కడ, కదలికలు ఏమిటి, ఎంటువంటి రూపాలు మనం అనుభిస్తున్న తీవ్ర మార్పులు, గాయాలు అర్థం చేసుకోవటానికి వీలు కల్పిస్తాయి? ఇంకా, మనం ఏ విధంగా, తక్షణమే మన జీవితాల సారాన్ని వార్తా కథనం కాదు అనుభవం అని తెలుపగలం?

రంగస్థలం అనుభవం గల కళా రూపం.

విస్తృత వార్తా ప్రకటనలు, అనుకరణ అనుభవాలు, భయానకమైన భవిష్యత్ ఊహల తో మునిగిపోయిన ఈ ప్రపంచంలో, పారదర్శకత, అంతం లేని ఒక జీవితం, పర్యావరణ వ్యవస్థ, స్నేహం, లేదా విచిత్ర విహంగంలోని వెలుగు నాణ్యతను అనుభూతి పొందటానికి, ముగింపు లేని, పునరావృత మవుతున్న ఆలోచలను దాటి ఎలా చేరగలం? రెండు సంవత్సరాల కోవిడ్-19 మనుష్యుల ఆలోచనా శక్తిని మసకగా చేసింది, వారి జీవితాలను చిన్నాభిన్నం చేసింది, సంబంధాలను తుంచి వేసి, మనందరినీ ఏమీ లేని భయానకమైన అధః పాతాళంలోకి మానవ నివాసాన్ని తోసి వేసింది .

AVARTAN, 5 HILL VIEW SOCIETY, 46/4 ERANDAWANE, PAUD ROAD, PUNE, MAHARASHTRA 411038
Email: iapar.india@gmail.com

ఈ సమయంలో ఎటువంటి ఆలోచనా విత్తులను నాటాలి, తిరిగి మొక్కలుగా పెంచాలి, ఏపుగా పెరిగి, హాని కలిగించే జీవ రాశిని మొత్తంగా, చివరికి ఎలా తొలగించాలి? చాలా మంది మనుష్యులు ఆ అంచున ఉన్నారు. అనుకోకుండా, లేదా అర్థరహితంగా మరింత హింస చెలరేగుతోంది. ఎన్నో స్థాపించిన వ్యవస్థలు జరుగుతున్న విధ్వంసానికి ప్రతిరూపాలుగా కనిపిస్తున్నాయి .

జ్ఞాపకంగా మనం చేసుకునే కార్యక్రమాలు ఎక్కడ? మనం ఏమి గుర్తు పెట్టకోవాల్సిన అవసరం ఉంది? ఎటువంటి పద్ధతులు చివరికి మనల్నిమళ్ళీ ఆలోచింప చేసే దిశగా అడుగులేస్తూ, ఇంతకు ముందు ఎప్పుడూ వేయని సాధనా మార్గాలను అన్వేషిస్తున్నాయి ?

చారిత్రక ఆశయం, ఉద్దేశ్యం, యధార్థ స్థితికి చేరటం , మరమత్తు, సంరక్షణ చేయటానికి రంగస్థలానికి వినూత్న పద్ధతులు అవసరముంది. మనల్ని వినోదింప చేయాల్సిన అవసరం లేదు. మనం ఒక చోట సమావేశ మవాల్సిన అవసరం ఉంది. మనం ఆలోచనలను వ్యక్తపరచ వలసిన అవసరం ఉంది, ఆ విధంగా ఆలోచనలను పరస్పరం పంచుకునే అలవాటు చేసుకోవాలి. అలా అందరి ఆలోచనలను సమానత్వం తో వినగలిగే సంరక్షణ మనకి అవసరం.

మానవులు, దేవుళ్ళు, మొక్కలు, జంతువులు, వానచినుకులు, కన్నీళ్లు, పునః సృష్టి మధ్య ఆలోచనా సమనత్వంతో ఉన్న భూమి మీద సృష్టించినదే రంగస్థలం.

బుద్ధుడు పూవు ఆభరణా సూత్రం లో మానవ జీవితంలో పది విధాల గొప్ప ఓర్పును తెలియచేశారు. అందులో అత్యంత శక్తివంతమైనది అన్నిటినీ ఎండమావులుగా అర్థం చేసుకునే ఓర్పు. ఈ ప్రపంచంలో జీవితాన్ని రంగస్థలం ఎప్పుడూ ఒక ఎండమావితో పోలుస్తూ ఉంటుంది , మానవ భ్రాంతి, మాయ, అంధత్వం, స్వేచ్ఛతో కూడిన స్పష్టత, బలం తిరస్కరణల ద్వారా చూడటానికి తోడ్పడుతుంది.

మనం చూస్తున్న దాని గురించి చాలా ఖచ్చితంగా ఉన్నాము, దానిని అర్థం చేసుకునే విధానం ఎలా ఉందంటే ప్రత్యామ్నాయ వాస్తవాలు, కొత్త అవకాశాలు, వివిధ విధానాలు, కనిపించని సంబంధాలు, సమయాతీత సంబంధాల ను చూసి, అనుభూతి చెందలేక పోతున్నాము.

మన మనసుల, ఇంద్రియాల, ఊహల, చరిత్రల, భవిష్యత్తును ఆంతరికంగా శుభ్రపరిచే సమయం. ఈ పనిని దూరంగా ఉన్న మానవులు ఒక్కళ్ళే చేయలేరు. ఈ కార్యక్రమం అందరూ కలిసి చేయాల్సినది.
ఈ కార్యక్రమం అందరూ కూడుకొని చేయటానికి రంగస్థలం అనేది ఒక ఆహ్వానం.

మీ కార్యక్రమానికి మనఃపూర్వక ధన్యవాదములు.

పీటర్ సేలార్స్.

Original Message in English:
Peter Sellars, U.S.A.
Theatre, Opera, Festival Director

Translation into TELUGU:
Dr.P.V.Radhika,
Assistant Professor in Commerce &
Psychologist
Vijayawada, Andhra Pradesh.
E-mail: radhi3sree@yahoo.co.in